కీర్తి, ప్రశంసలే
గొప్పనుకున్న ఆమెకి
జీవితంలో
చివరికి మిగిలింది?

# సందిగ్ధ సంధ్య

యం. వీరేశ్వరరావు కథ

స్వప్నసీమలు దాటి సుషుప్తి కరిగి జాగృతి ప్రారంభమయ్యాక లేతపచ్చ ఆకు మీద జారిపోతున్న మంచు ముత్యం 'ప్రియా నా జీవితం కొద్ది క్షణాల్లో భూస్థాపితం కాబోతున్నది! ఈ లోగా నా ద్వారా నీకు ఆనందం కలిగితే ఈ చిన్న జన్మకు అదే చాలు'.

* * *

ఆ రాత్రి:

సాధారణంగా పెళ్ళయినవాళ్ళల్లో ఒకళ్లలో ఒకళ్లు కరిగి 'అద్వైతమే' ఆనందంగా బతుకుతూ....

అతను...?

—ఆమె నాట్యానికి మురిసి మువ్వల రవళిలో ఒక మువ్వగా మారాలని భావించాడు.

ఆమె నాట్యానికి అతను హాజరై, అభిమానిగామారి భర్తగా మారి ఆమెతో స్వర్గ సౌఖ్యాలు పంచుకోవడానికి సమాయత్తమవుతుండగా—

ఆమె భుజంమీద చెయ్యివేసినపుడు..

'వద్దండి! డాన్స్‌చేసి అలిసిపోయాను!!'

ఊహించని ఆశాభంగము!

లేచి వెన్నెల్లోకి వచ్చాడు.

వెన్నెల ఇలాంటి కథలు చాలా చూసి ఉంటుంది.

శేఖర్ ఆలోచిస్తున్నాడు. 'ఇదేమిటి? నాట్యాన్ని అభిమానించి పెళ్లచేసుకున్న మాట వాస్తవమే! ఆమెకి డాన్సే జీవితం' అన్న వాస్తవం అతను జీర్ణించుకోలేకపోతున్నాడు...

హాల్లోకి వచ్చాడు.



టేబిల్‌మీద నటరాజ విగ్రహం నవ్వులు చిందిస్తోంది.

భార్యకి ఇచ్చిన బిరుదులూ, షీల్డులూ...

నాట్యమయూరి, నటరాజ వారసి...... వగైరా......

ఇవేమి తనకి తృప్తినియ్యవా? అవు తను నాట్యం చెయ్యడం లేదుకదా!

ఎక్కడో చదివిన జ్ఞాపకం.

'భార్య తెలివితేటలకన్న మగాడు అమాయకత్వాన్ని ఎక్కువ ఇష్టపడతాడు'

ఆ రోజు...

గ్రీన్‌రూమ్‌లో తొలిసారి 'మేఘన'ను అభినందించడానికి వెళ్లినపుడు—

ఆమె చిరునవ్వు...

ఇంకా గుండెల్లో ఉంది!

భావుకత్వం ఒకటే మనిషిని బ్రతికించదని తరువాత ఆరు నెలలు కాపురం చేసాక అర్థమయ్యింది!

కలిసి గడిపిన సందర్భాలు తక్కువ...

నాట్యం.. నాట్యం.. ఆ 'పదం' వినీవినీ విసుగు వస్తోంది!

కొద్దికాలం సర్దుకోమంటుంది!

ఇతరుల ఆనందం కోసం నాట్యం చేసే ఆమె నా కోసం మాత్రం ఒక్క ప్రోగ్రాం వదులుకోదు!

తను మాత్రం వెర్రివాడిలా...

ఆమె కోసం...

ఎన్నో సాయంత్రాలు... ముఖ్యమైన విషయాల్ని వదిలి... స్నేహితుల్ని వదిలి...

ఈ మధ్యే ఓ స్నేహితుడు అన్నాడు—

"ఏరా శేఖర్ ఎలా నడుస్తోంది దాంపత్యం!" అని

"ఇంకేం నడుస్తుంది? ఆవిడ ఎప్పుడూ ప్రదర్శనలే! స్టేజీమీద!" ఎవరో అన్నారు.

గొల్లున నవ్వులు... నవ్వులు... వ్యంగ్యంగా... సూటిగా గుండెల్లో గుచ్చుకుంటూ..

చేతిలో గ్లాసు జారి కింద పడి బద్దలైంది!

మేఘన లేచింది.

"అయ్యో గ్లాసు బద్దలైందా? రెస్టు తీసుకోండి పడుకొని" అంది మేఘన! ముక్కలు ఏరుతూ...

"గ్లాసు కాదు. హృదయం బద్దలైంది" ఆవేశాన్ని అణచుకుంటూ అన్నాడు శేఖర్.

'యు నాటీ! సినిమా డైలాగ్స్ ఎందుకు?–' అని నవ్వి.. పడుకొంది...

* * *

ఆ రోజు రాత్రి... శేఖర్ పెదవులు మేఘన పెదవుల్ని మూస్తున్నప్పుడు... 'ఎప్పుడూ అదే కోరికా.. రేపు రెండు ప్రోగ్రాములు... నా ప్రతిష్టకి సంబంధించినవి' అంది మేఘన!

"కేవలం ఆ కోరికే అయితే దానికి అంగడి అందాలు ఉన్నాయి".

"ఉంటాయి.. వెళ్లండి.. ఆ మాత్రం దానికి నాతో పెళ్లి ఎందుకు! మీకు కళ అంటే తెలియదు. కళాకారులకు సహకరించడం తెలియదు... పగలు వండి రాత్రి మీ కోరిక తీర్చే మామూలు ఆడదాన్ని చేసుకోవాల్సింది... కళ సంగతి మీకు తెలియదు... కళ ఒక తపస్సండి... కళాకారుడు రస సృష్టిలో ప్రపంచాన్ని మర్చిపోతాడు..

'భర్తతో సహా...! నేను నోరు జారానని అంటావుగాని ఆత్మ పరిశీలన చేసుకో. కొంచెం నా కోపం వెచ్చించడం తప్పయిందా. నేను భర్త కోరని విపరీతమైన కోరిక కోరలేదేం! సహజమయినదే... సౌందర్య... సహితమే! అన్నాడు శేఖర్.

మేఘనతో సహజీవనం కష్టమయి శేఖర్

కుమిలిపోని రోజు లేదు.

శేఖర్‌తో గడుపుతున్నది చాలా తక్కువ సమయం అయింది.

పెళ్లయ్యాక సమస్యలు ఈ రకంగా వస్తాయని అతను ఊహించలేదు! ప్రేమ గుడ్డిది...

ప్రేమ గుడ్డిది..! అని ప్రపంచానికి తెలిసేలా గట్టిగా అరవాలనిపించింది.

* * *

మేఘన శేఖర్‌ల పెళ్లిరోజు ఆ రోజు.....

సాయంత్రం సినిమాకి టికెట్స్ తెచ్చాడు శేఖర్.. కానీ మేఘన అభిమాని ఆమె జీవితచరిత్ర పుస్తకం వ్రాస్తానని ఇంటర్‌వ్యూ గురించి వచ్చాడు.

ఇంటర్‌వ్యూ లేటయిపోవడం, టిక్కెట్స్ పనికిరాకుండా పోయాయి. శేఖర్ కళ్లు అరుణవర్ణం దాల్చాయి.

'కనీసం పెళ్లిరోజున కూడా నీకు కళ ఎక్కువ అయ్యింది'

నీకు కావలసింది భర్త కాదు. కాపలావాడు.

నన్ను ఎందుకు? ఒక జర్మన్ షెపర్డ్ డాగ్‌ను కొనుక్కో...

'సారీ డార్లింగ్ అంది...' మేఘన...

ఆమె మాటలు వినిపించుకోలేదు. వెళ్లిపోయాడు..


శేఖర్ ఆమె జీవితంలోంచి...

శేఖర్, మేఘన విడాకులు తీసుకున్నారు.

........

* * *

ప్రేమ స్త్రీ, పురుషుల మధ్య మాత్రమే పరిమితం కాదు. విశ్వవ్యాప్తం.. ప్రేమ ఇవ్వడం గురించి ఆలోచించలేదు ఇన్నాళ్లు... ఇవ్వడంలో ఉన్న ఆనందం... తీసుకోవడంలో లేదని.. ప్రేమని— ఇవ్వడానికే వెళ్లాడు..



ఎం.ఎ. సైకాలజీ చేసిన శేఖర్ ఇన్స్టి ట్యూట్ ఫర్ మెంటల్లీ హాండీకాప్డ్ చిల్డ్రన్‌కి సేవలందించాడు...

తృప్తి....

తృప్తి.. ఇతరుల పెదవుల మీదకి నవ్వు తెప్పించి తను నవ్వుతూ... ఎంత ఆనందం! పిల్లల స్వచ్ఛమైన నవ్వుచూసి మేఘనను సైతం అతను మర్చిపోయాడు...

'జీవ్స్' చేసిన గాయాల్ని ప్రేమతో మాన్పుతున్నాడు.

* * *

పదేళ్ల గడిచిన తర్వాత...

ఆమె...

వచ్చింది...

శేఖర్ పనిచేస్తున్న ఇన్స్టిట్యూట్‌కి..

ప్రిన్సిపాల్‌ని కలుసుకుంది.

ప్రిన్సిపాల్ ఆమెను చూడగానే!

'మేఘనా... ఇన్నాళ్ల తర్వాత...

అతను ఆశ్చర్యపోయాడు.

మేఘన కూర్చుంది.

'చెప్పు మేఘనా.. సంగతులు..'

'శేఖర్ నన్ను క్షమించు..' అంది మేఘన అశ్రునయనాలతో

'క్షమించడమా... ఆ రోజు నేను తొందరపడ్డాను. నెమ్మదిగా ఓపిక పట్టవలసి ంది. ప్రేమ, కామం కలిసి వరదలా వస్తాయి..'

'లేదు శేఖర్ తప్పునాది.. చప్పట్లు, కీర్తి ఇదే జీవితం అనుకున్నాను. కానీ నన్ను గుండెల్లో పెట్టి చూసుకొనే తోడు.. అదే పోయింది'.

అక్కడ మేఘనతో ఒక చిన్నపిల్ల ఉంది. ఎటో చూస్తోంది!

'ఈ పిల్ల?' అంటూ ఆగిపోయాడు శేఖర్!

'నా పిల్లే.. మెంటల్లీ రిటార్డెడ్' అంది మేఘన. 'నిన్ను బాధపెట్టినందుకు దేవుడు వేసిన శిక్ష'

మేఘనా... అని చలించిపోయాడు.. శేఖర్..

'నిజం శేఖర్.. భరించాలి.. నీతో విడాకులు తీసుకున్నాక రిటైర్డ్ మేజర్ని పెళ్లి చేసుకున్నా.. అతనితో ఈ పాప..'

'పాప పేరు ఏమిటి?'

'శ్యామల'

'అరే మా అమ్మ పేరు అది' అన్నాడు శేఖర్ వుద్వేగంగా.

'కావాలనే పెట్టుకున్నాను' అంది మేఘన.

'మేఘనా.. గతం గురించి చింతించకు. నీ పిల్లని బాగు చేసే బాధ్యత నాది. మామూలు పిల్లవాడు ఒక నెలలో నేర్చుకున్న విషయం.. మానసికంగా ఎదగని చైల్డ్ ఆరు నెలలు తీసుకుంటాడు..'

శేఖర్ శ్యామలని ప్రేమగా అందుకున్నాడు.

చాలా కాలం తర్వాత మేఘనకి తేలికగా ఉంది మనస్సు!

'శేఖర్ నా మీద కోపం లేదా?' అడిగింది మేఘన!

'ఉంది. శ్యామలని తొందరగా తీసుకురానందుకు!'

మేఘన గలగలా నవ్వింది!

శేఖర్ హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు.

ఫీజుకట్టి మేఘన వెడుతున్నప్పుడు శేఖర్ అడిగాడు..

'నువ్వు ఇప్పుడు?'

'డాన్స్ స్కూల్ నడుపుతున్నా..'

శేఖర్ దగ్గరుండి మేఘనకు ఇన్స్టిట్యూట్ చూపించాడు. పిల్లల్లో అభివృద్ధి అధ్యాపకుల కృషి అదీ.. శేఖర్ని మెచ్చుకుంది మేఘన!

మేఘన వెడుతూ శేఖర్ని అడిగింది..

'మళ్లీ పెళ్లయ్యిందా?'

'ఆ ఒక్కటీ అడక్కు' అని నవ్వేశాడు. మేఘన వెళ్లిపోయింది.

మేఘనా! ఐదేళ్ల క్రితం ఆలోచన ఉండేది.. ఇప్పుడు అది చిన్న ఆలోచనలా కనిపిస్తోంది, ఇప్పుడు నా బాధ్యత ముందు!

కాదు ప్రేమ ముందు అనుకున్నాడు ఇన్స్టిట్యూట్ని తృప్తిగా చూస్తూ...

*




తెల్లమచ్చలు

30 గంటలలోనే తెల్లమచ్చలు మార్పు చెందడం ప్రారంభం. మరియు సహజమైన శరీరపు రంగులోనికి మారుతుంది. 7 రోజులకు మందు ఉచితం.

నెరసిన జుట్టు



ఆయుర్వేద వైద్యంతో జుట్టు అకాల నెరపును అరికడుతుంది. తెల్లని జుట్టును నల్లగా మారుస్తుంది. జుట్టు రాలడాన్ని అరికడుతుంది. చికిత్స కోసం వెంటనే వ్రాయండి. ఒక సీసా రూ.35/– మూడుసీసాలు రూ.90/– పరీక్షార్థ మందు ఉచితం

గుప్తరోగములు



స్త్రీ పురుషులు, దీర్ఘస్ఖలనం, శీఘ్రస్ఖలనం, అంగం బలహీనత, నపుంసకత్వం, సిఫిలిస్, గనేరియా తదితర సుఖవ్యాధులతో బాధపడుతున్నారా! స్త్రీలు లికోరియా, సంతానహీనత, రుతుక్రమ లోపాలు, నెన్ను నొప్పులతో బాధపడుతున్నారా! చింతించకండి. మా నూతన పద్ధతిలో పరీక్షార్థ 7 రోజుల మందు ఉచితం. వ్యాధి వివరాలు తెలపండి. తప్పక ఫలితం వుంటుంది. చికిత్సార్థ సంప్రదించండి.

VIDYA MK MATHUR (MK)
P.O. Katri Sarai (Gaya)